# ధనుస్సురాశి

## మూల 1, 2, 3, 4 పాదములు, పూర్వాషాడ 1, 2, 3, 4 పాదములు, ఉత్తరాషాడ 1 వ పాదము

ఈ రాశి వారికి గురుడు జూలై 13 వరకు 8 వ స్థానములో తామ్రమూర్తి తదుపరి 9 వ ఇంట తామ్రమూర్తి గా సంచరించును, శని ఈ సంవత్సరమంతా 12 వ ఇంట తామ్రమూర్తి, రాహువు జనవరి 29 వరకు 10 వ ఇంట రజితమూర్తి, తదాది 9 వ స్థానములో రజితమూర్తి గానే సంచరించును, కేతువు జనవరి 29 వరకు 4 వ ఇంట రజితమూర్తి, తదాది 3 వ ఇంట రజితమూర్తి గా సంచారము చేయును.

మొత్తము మీద ఈ రాశివారికి శుబానుకూలత మిశ్రమముగా వుంటుంది, శుభకార్యములకు, ఆర్ధిక ఇబ్బందులు, విఘ్నములు ఎక్కువగా ఎదురవుతుంటాయి. వీరికి గురుడు జూలై 14 వరకు ఒకమోస్తరుగా ఉన్నను తదుపరి కొంత మేలు చేకూరుతుంది, దైవకార్యములందు ఎక్కువగా పాల్గొంటారు, విద్య, ఆరోగ్య, ఆర్ధిక విషయాలలో గోప్యత పాటించుట మంచిది, గృహ నిర్మాణము, నూతన వ్యక్తుల పరిచయాలు లాభిస్తాయి, సంతానము ద్వారా శుభ విషయములు వింటారు, అవివాహితులకు వివాహ యోగ్యము, జీవితమూ ఆహ్లాదముగా వుంటుంది.

వీరికి ఈ సంవత్సరము నుండి ఏల్నాటి శని ప్రారంభమవుతుంది. శని ద్వాదశి సంచారము వలన మనసున తలచిన కార్యములు, విఘ్నములు, ఆటంకములతో పూర్తి చేయుదురు. అనుకోని కలహములు ఎదురవుతాయి, మీరు ఆత్మవిశ్వాసముతో ముందుకు సాగుతారు, శరీర ఆరోగ్య విషయములో కొంత జాగ్రత్త అవసరము, దగ్గరి బంధువుల ఆరోగ్యము పట్ల కలత చెందుతారు, చేడువార్త వినవలసి వస్తుంది. విద్యార్థులు అధిక శ్రమ పట్టుదల కలిగియున్న మాత్రమె విజయులు కాగలరు, వృత్తి ఆధారిత, వ్యాపారస్తులకు మిశ్రమ ఫలితాలు వుంటాయి. నూతన వ్యాపార ప్రారంభ ఆలోచనలు మానుకొనుట మంచిది. వ్యవసాయదారులకు మంచి ఫలితాలు పొందుతారు, రాజకీయ నాయకులకు మాట చెల్లుబాటు అవుతుంది, కాని ప్రజల ఆదరణ చూరగొనుట యందు విఫలమవుతారు, శాస్త్ర సాంకేతిక, ఆర్ధిక రంగాలవారికి, చిరు వ్యారులకు మంచి సమయము.

ఈ రాశివారు శని జపము, హోమాదులు నిర్వహించుట మంచిది, ప్రతి శనివారము శనైశ్చరునికి తిలాభిషేకము చేయించుట మంచిది. స్త్రీలు దత్తాత్రేయ, గణేశ స్తోత్రములు పారాయణములు చేయుట మంచిది.

www.sakalapoojalu.com